రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని మోతిగానాపూర్ గ్రామానికి చెందిన వెంకటేష్ యాదవ్ అనే యువకుడు శుక్రవారం షాద్‌నగర్-బాలానగర్ జాతీయ రహదారి మధ్య దుర్మరణం పాలయ్యాడని స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం అశోక్ లేలాండ్ లారీ ఢీకొనడంతో మోతి ఘనపూర్ గ్రామానికి చెందిన 30 ఎండ్ల వెంకటేష్ యాదవ్ దుర్మరణం పాలనట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. జీవీఎస్ నోవాపాన్ పరిశ్రమ ముందు ఈ ఘటన చోటు చేసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు షాద్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని షాద్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం పంపి అనంతరం బంధువులకు అప్పచెప్పారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

శనివారం | ఆగస్టు 03, 2024 | www.navatelangana.com

ప్రమాదకరంగా విద్యుత్ లైన్




నవతెలంగాణ- కొల్లాపూర్

చెట్ల మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్తు లైను లేకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట శ్రీనివాసులు తెలిపారు. కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో కరెంటు వైర్ల మధ్య భారీ చెట్లు ఇళ్ల పక్కన చెట్లపొదలు కాలనీవాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో పలు రాకాల సమస్యలు నెలకొన్నాయన్నారు. ఇండ్ల మధ్య కాలి స్థలాల్లో పెరిగిన పొదలు అడవిలా తలపెస్తున్నాయని కాల్వలు అపరిశుభ్రంగా ఉండడంతో ఇండ్లలోకి దోమలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. దీంతో విష జ్వరాలు, మలేరియా ,డెంగ్యూ రాకముందే శ్రద్ధ వహించాలన్నారు. కరెంటు తీగల మధ్య పెద్ద చెట్లను తక్షణమే తొలగించాలని కాలనీ ప్రజలు ఆవేదనను మున్సిపల్ కమిషనర్ ముందు ఉంచుతానని తెలిపారు. వీరి వెంట కాలనీవాసులు ఉన్నారు

కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్

- హెచ్చరికలు జారీ చేసిన జిల్లా ఎస్పీ డి జానకి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పేరు,ఫోటోతో ఒక నెంబర్ 947846 05962తో ఒక వాట్సాప్ నకిలీ అకౌంట్‌ను సైబర్ నేరగాళ్లు సృష్టించి, సామాజిక మాధ్యమాల్లో ప్రచురించారని జిల్లా ఎస్పీ జై జానకి తెలిపారు. శుక్రవారం ఇలాంటి నకిలీ వాట్సప్ సెల్ ఫోన్ కు ఎవరు ఫోన్ చేయొద్దని సృష్టించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు., జిల్లా ఉన్నతాధికారి అయినా కలెక్టర్ ఫిర్యాదుతో తగు చర్య నిమిత్తం పోలీసు అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి ఈ నెంబర్ మరియు ఉన్నత అధికారి పేరుతో ఎవరైనా కాల్ చేసినా లేదా మెసేజ్ పంపినా అట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత పోలీసు అధికారికి వివరాలు తక్షణమే అందించగలరని కోరారు. ఇటువంటి విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

రేవంత్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి

- మైనార్టీ సంక్షేమానికి రూ..3003 కోట్లు కేటాయించడం హర్షనీయం
- ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

సీఎం రేవంత్ రెడ్డి హయాంలోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతున్నారని ఆల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా అన్నారు. జిల్లా కేంద్రంలోని సొసైటీ కార్యాల యంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ.3003 కోట్లు కేటాయించడం హర్షనీయమని అన్నారు. అధిక మొత్తంలో నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు. ఉర్దూ మీడియం పాఠశాలలు, మైనార్టీ గురు కులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ఉర్దూ భాషను మండల స్థాయి నుంచి సెక్రటేరియట్ వరకు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని కోరారు.ఆర్టీసీ కార్మికులకు పనిభారం తగ్గించాలని, రాష్ట్ర పథకాల్లో ఆర్టీసీ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పీఆర్సీ సొమ్మును నగదు రూపంలో చెల్లించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న మిగతా బాండ్ డబ్బులు చెల్లించాలని, 8 గంటల పని సౌకర్యాన్ని కల్పించాలని, ఆర్టీసీ కార్మికులు వగలు, రాత్రి అనే తేడా లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు. వారికి ఇంక్రిమెంట్ పెంచాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆర్టీసీ కార్మికుల పిల్లలకు స్పెషల్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న నమ్మకం ఉందని అన్నారు. సమావేశంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ యాఖూబ్ పాల్గొన్నారు.

ఆపరేషన్ ముస్కాన్ -10తో బాల కార్మికులకు విముక్తి

- జిల్లా ఎస్పీ డి జానకి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



ఆపరేషన్ ముస్కాన్- 10 ద్వారా జిల్లాలో 58 మంది బాలకార్మికులను విముక్తి కల్పించినట్లు. జిల్లా ఎస్పీ డి జానకి తెలిపారు. శుక్రవారం ఆపరేషన్ ముష్కాన్ టీం సిబ్బంది యొక్క పనితీరును జిల్లా ఎస్పీ అభినందించారు. జులై నెలలో నిర్వహించిన ఆపరేషన్ ముష్కాన్ -10 కార్యక్రమాల ద్వారా తప్పిపోయిన పిల్లలతో పాటుగా, బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నా రులు, అక్రమ రవాణాకు గురౌవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. ఆపరేషన్ ముష్కాన్ -10 ద్వారా జులై 1 రోజు మొదలయి 31 జులై వరకు 58 మంది బాల కార్మికులను రిస్క్ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా లేబర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్, పోలీస్ అధికారులతో కలపి టీం ఏర్పాటు చేసి జిల్లాలోని వివిధ గ్రామాలలో పర్యటిస్తూ 58 మంది బాల కార్మికులను రిస్క్ చేయడం గొప్ప విషయమని తెలియజేశారు.సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించదానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.రిస్క్ చేసిన బాలల యొక్క పునరావాసం మరియు విద్యను కల్పించేలా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆపరేషన్ ముస్కన్ టీమ్ సభులను జిల్లా ఎస్పీ అభినందించారు.

డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024- 25 విద్యాసంవత్సరానికి గాను డిగ్రీ లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఎన్టీఆర్ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాల ప్రొఫెసర్. రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ కోర్సుల్లో బీఏ ,బీకాం ,బీఎస్సీ తెలుగు ,ఇంగ్లీష్ ,ఉర్దూ మీడియంలలో చేరడానికి అవకాశమని తెలిపారు. ఇంటర్, ఓపెన్ ఇంటర్, రెండు సంవత్సరాల ఐటిఐ డిప్లమా పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల ఆగస్టు 18 వ తేదీ లోపు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు సంబంధిత సర్టిఫికెట్లతో స్టడీ సెంటర్ ను సంప్రదించాలని కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజును ఈ నెల ఆగస్టు 18 వ తేదీలోగా ఆన్‌లైన్లో చెల్లించాలని పెర్కొన్నారు.పూర్తిసమాచారం కోసం 7382929757ను సంప్రదించాలన్నారు.

ప్రణాళికతో స్వచ్ఛ దనం.. పచ్చదనం

- ప్రజలు ఉద్యోగుల సమన్వయంతో కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రణాళిక తో ఆగస్టు 5 నుండి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను రోజు వారీ షెడ్యూల్ ప్రకారం పండుగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవోలు ఎంపీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులపాటు గ్రామాలలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు,యువత,గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలల్లో నిమ్మ, కరివేపాకు, బొప్పాయి, మునగ చెట్లను నాటాలి తెలిపారు. ప్లాస్టిక్ రహితంగా ఉందాం, గ్రామాల్లో,శివారులో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించాలని తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం"కార్యక్రమంను ప్రతి మండల,గ్రామ పంచాయతి వారీగా టీంలను ఏర్పాటు చేసిన టీమ్‌ల సమన్వయంతో ప్రభుత్వం సూచించిన మేరకు స్పష్టమైన ప్రణాళికతో కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం పై మండల స్థాయి లో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన టీమ్ లకు శుక్రవారం సాయంత్రం అవగాహన కార్యక్రమం నిర్వహించి కార్యక్రమం ఉద్దేశం వివరించాలని సూచించారు 5వ తేదీకి ముందుగానే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ ఉద్దేశ్యాన్ని, కార్యక్రమ వివరాలు తెలియజేసేలా ప్రభుత్వ కార్యాల యాలు, ఇన్స్టూషన్ లు, పిహెచ్సి మొదలగు ప్రభుత్వ భవనాల ప్రహరి గోడలపై పెయింటింగ్ చేయించా లన్నారు. ఆగస్టు 5న స్వచ్ఛ దనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించాలన్నారు.స్థానిక నాయకులు, మహిళా స్వయం సహాయక సభ్యులు,యువత,వార్డు కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించాలన్నారు .సమావేశంలో మహిళా స్వయం సహాయక సభ్యులు ఆగస్టు 5 నుండి 9 వరకు చేయవలసిన కార్యక్రమాలు గురించి చర్చించాలన్నారు.వీధి కుక్కల బెడద ,ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేయుట గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆగస్టు 8 న ఆరోగ్యం, వీధి కుక్కల బెడద పై దృష్టి సారించాలని అన్నారు.సీజనల్ వ్యాధులు,డెంగ్యూ, మలేరియా దోమల కాటు ద్వారా వ్యాపించకుండా మహిళా స్వయం సహాయక సభ్యులు, ఆశావర్కర్లు ప్రజలకు ముందు జాగ్రత్తలు తీసుకోనేలా అవగాహన కలిగించాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని గ్రామ పంచాయతీలు,పట్టణ ప్రాంతాల్లో జ్వర సర్వే నిర్వహిస్తారని అన్నారు. జ్వరాల రిపోర్ట్ అయితే ఆ ప్రాంతం లో విస్తృతంగా పరిశుభ్రం, ఆంటీ లార్వా, ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఆయిల్ బాల్స్ తయారీ చేసి నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా వదలాలని సూచించారు. గాంబూషియా చేపలను వాటర్ ట్యాంక్ లలో వదలాలని అన్నారు..పట్టణ ప్రాంతాల్లో జంతు జనన నియంత్రణ కేంద్రాలు లేని చోట ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు.పశు సంవర్థక శాఖ పంచాయతీ కార్యదర్శులు,మున్సిపల్ కమిషనర్ ల సహకారంతో కుక్కల పై సర్వే చేయాలని అన్నారు.మనుషుల పై దాడి చేసే కుక్కలను గుర్తించి వాటికి స్టరీలైజ్ చేయాలని అన్నారు 5వ తేది నుండి 9 వరకు నిర్వహించే కార్యక్రమాలలో ప్రతిరోజు శానిటేషన్,ప్లాంటేషన్ కార్యక్రమాలు జరగాలని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు వంటి వాటిని మనం వాడకుండా మిగిలిన వారందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని బాధ్యతగా చేపట్టి కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్‌డీఓ నర్సింహులు, ఇంచార్జ్ డీపీఓ రామిరెడ్డి,డీఎఫ్ఓ సత్య నారాయణ, డీఎంహెచ్ఓ డా.పద్మ అధికారులు పాల్గొన్నారు.



పట్టణంలో స్వచ్ఛదనం - పచ్చదనం

- మున్సిపల్ కౌన్సిల్‌లో యాక్షన్ ప్లాన్
- మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పట్టణంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ఈనెల 9 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ తెలిపారు.శుక్రవారం చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో యాక్షన్ ప్లాంట్ రూపొందించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ పురపాలక సంఘం యందు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా స్వచ్ఛదనం - పచ్చదనం తీసుకోవడం జరిగిందన్నారు. వారం రోజులపాటు పక్కా ప్రణా ళికతో పట్టణంలోని వార్డు అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాల వివరాలు ఆయన వివరించారు.వార్డుల్లోని స్వచ్ఛత,ప్లాస్టిక్ నివారణ, చెత్త సేకరణలో తడి,పొడి వేరుచేయడం,ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల తదితర కార్యాలయాలపై శుభ్రత చేయించడం,డెంగ్యూపై అవగాహన కార్యక్రమాలు, వన మహోత్సవం కార్యక్రమాలు ఏర్పాటు-మొక్కలు నాటడం, కుక్కల నివారణపై చేపట్టే చర్యలపై,అవగాహన కల్పించడం చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఈ పట్టణంలో విజయవంతంగా అందరం కలిసికట్టుగా పనిచేసే విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పవన్ కుమార్ , మున్సిపల్ ఇంజనీర్ డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు, మున్సిపల్ జవాన్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితులకు అండగా నిలబడదాం

- నిధి సేకరణకు సీపీఐ(ఎం) పిలుపు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితులకు మానవత్వంతో అందరం అండగా నిలబడదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు కోరారు.శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సాయం అందించేందుకు నిధి సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం వరద ల్లో వేలాది కుటుంబాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. భారీ వర్షాలు ఆకస్మిక వర్దలతో కొండ చర్యలు విరిగిపడి దాదాపు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, భారీగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించిందని వారు తెలిపారు.

బాధితులకు సహాయార్థం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పలువురు దాతలతో విరాళాలను సేకరించడం ప్రారంభించారు. మొదటిరోజు 23,400 రూపాయలు విరాళాలు వచ్చా యని వారు తెలిపారు.సీపీఐ(ఎం) జిల్లా కార్య దర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, రాజ్ కుమార్‌ల బృందం పలువురును కలిసి వయ నాడులో సంభవించిన వరద బీభత్సం బాధితులకు సహాయం అందించాలని అర్థించారు.

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ ముందుగా రూ.2500 అందించి. తనఉదారత్వాన్ని తెలిపారు. అనేకమంది డాక్టర్లు, ఉద్యోగులు దాతలు ముందుకు వచ్చి ఉదారంగా విరాళాలు అందజేశారని తెలిపారు. దాతల నుంచి మంచి స్పందన వచ్చిందని, జిల్లాలోని సీపీఐ(ఎం) శ్రేణులంతా శని, ఆదివారాల్లో కేరళ వయనాడ్ వరద బాధితులకు విరాళాలు సేకరించాలని వారు పిలుపునిచ్చారు.

హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

- డీఆర్ఓకు కేవీపీఎస్ వినతి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలోని సాంఘిక సంక్షేమ హై స్కూల్, కాలేజ్ విద్యార్థుల విద్యార్థులు పెంచాలని, హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం డిఆర్ఓకు కేవీపీఎస్ జిల్లా కమిటీ నుంచి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 20 నుంచి 31 వరకు 10 హాస్టల్స్, 2 కాలేజీ హాస్టల్లో సర్వే చేసినట్లు వారు తెలిపారు. మా దృష్టికి వచ్చిన సమస్యలను,డీఆర్ఓ దృష్టికి తీసుకు పోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, విద్యార్థు లకు నాసిరకం భోజనం పెడుతున్నారని తెలిపారు., పెరిగే ధరల కనుగొణంగా హైస్కూల్ విద్యార్థులను చార్జీలు 950 నుంచి 2000 వరకు, కాలేజీ విద్యార్థుల, మెస్ చార్జీలు , 1500 నుండి 2500 పెంచాలని కొరారు. మా డిమాండ్‌ను ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలని వారు కోరారు. వానా కాలంలో హాస్టలు విద్యార్థులు అనేక రోగాలకు గురి అవుతున్నారని తెలిపారు. హాస్టళ్లకు మెడికల్ కిట్ (జ్వరము,దగ్గు,జలుబు, కడుపునొప్పి, వాంతులు) వంటి వాటికి హాస్టల్లోకి మందులు పంపాలని వారు కోరారు. హాస్టల్ లో ప్రారంభమై 50 రోజులు కావస్తుంది, నేటికీ ప్లేట్లు,గాస్లు, దుప్పట్లు, బ్యాగులు, ఇవ్వలేదని వారు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు నేటికీ ట్యూషన్ ప్రారంభం కాలేదు, అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.హాస్టల్ విద్యార్థుకు ప్రతి నెల మెడికల్ చెక్ అప్ చేయించాలని వారు కోరారు. కాలేజీ విద్యార్థులకు ప్యాకెట్ మనీ 500 నుండి 1000 రూపా యలకు పెంచాలన్నారు. వాటిని రెగ్యులర్ గా ఇవ్వాలని వారు కోరారు హాస్టల్లో మౌలిక సమస్యలైన, మంచినీరు,పరిశుభ్రత, వంటివి పాటించేందుకు వార్డెన్లకు ఆదేశాలు ఇవ్వాలని, వార్డెన్ రెగ్యులర్గా ఉదయం సాయంత్రం హాస్టల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ , టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, జిల్లా నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

గ్రామ కార్యదర్శులకు వీడ్కోలు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలల్లో విధులు నిర్వహించిన 17 మంది గ్రామ కార్యదర్శిలు ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశాలంకారం శుక్రవారం ఎంపీడీవో విజయ కుమారి సిబ్బంది వీడ్కోలు పార్టీ నిర్వహించారు. ఇక్కడ పనిచేసిన గ్రామ కార్యదర్శులు వివిధ మండలాలకు ప్రభుత్వం బదిలీ చేయడంతో వారిని శుక్రవారం రిలీవ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



నవతెలంగాణ -హన్వాడ

రాష్ట్రంలో మాదిగలు ఉప కులాలకు ఏబీసీడీ వర్గీకరణ చేయాలని గత 40 ఏళ్లగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక రూపాల్లో పోరాటం చేసి గత ప్రభుత్వాలపై ఎన్నోసార్లు ఒత్తిడి తీసుకొచ్చి చేసిన ఉద్యమాల పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు న్యాయమైన ఏబీసీడీ వర్గీకరణ డిమాండ్‌ను కల నెరవేర్చిందని మాజీ సర్పంచ్ వసంత శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంబాద్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ఎ నం శ్రీనివాస్ రెడ్డి ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మాదిగల కల నెరవేరిందని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని వర్గీకరణ చేయాలని అన్నారు. దీంతో విద్యా ఉపాధి ఉద్యోగ రంగాలలో మాదిగలకు సరైన అవకాశాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో జోగు వాసు మల్లేష్, మాసయ్య, కురుమయ్య, పేట సత్యారెడ్డి, జి నర్సింలు, ఎర్ర ఆంజనేయులు ,అంజలయ్య ,ప్రవీణ్ ,రామయ్య ,బుచ్చయ్య, యువకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- కాంగ్రెస్ నాయకురాలు సీబీ శ్రీపూజిత
- క్రిస్టియన్ కాలనీలో వన మహోత్సవం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సీబీ శ్రీపూజిత అన్నారు. జిల్లా కేంద్రం 48వ వార్డు క్రిస్టియన్ కాలనీలోగల కమ్యూనిటీహాల్ లో శుక్రవారం 75వ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి మొక్కలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె పలువురికి మొక్కలు అందజేశారు. సీబీ శ్రీపూజిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుదామని కోరారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ దాగి ఉందన్నారు. విరివిగా చెట్లు ఉండడం వల్ల వాతావరణం సమతూల్యంగా మారి సకాలంలో వర్షాలు కురుస్తాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారి యాదమ్మ, ఆర్పి దివ్య, ఈసీ అంజమ్మ నాజియ, జయశీల పాల్గొన్నారు.



ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసిన నాయకులు



నవతెలంగాణ - అమరచింత

రాష్ట్ర టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ని శుక్రవారం హైదరాబాదులో టీపీసీసీ అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, కాంగ్రెసు జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్‌ఖాన్ లు కలిశారు. అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూరులో విద్యుత్తు సబ్ స్టేషన్ను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అమరచింత మండలం అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని కోరారు. అలాగే టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండి చైర్మన్ ముజఫర్ ఫారుకి ని కలిసి అమరచింత మండల పరిధిలోని నాగు కడుమూర్, ఆత్మకూరు మండలంలోని దేవరపల్లిలో విద్యుత్తు సబ్ షన్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ముజఫర్ ఫారుకి స్పందిస్తూ తక్షణమే ఆ గ్రామాలలో విద్యుత్ సబ్స్టేషన్లను ఏర్పాటు చేయుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తులసిరాజు, జగన్మోహన్ రెడ్డి, మహమ్మద్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ బస్సుల్లో సీఎం సభకు ఉపాధ్యాయులు



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభకు వనపర్తి జిల్లాలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులను వనపర్తి జిల్లా కేంద్రం నుంచి ఫ్రీ బస్సులు కేటాయించి వారిని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం జెండా ఊపి సభకు తరలించారు. కృతజ్ఞత సభకు బయలుదేరుతున్న ఉపాధ్యాయుల బస్సులను పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి ఎల్బీనగర్ స్టేడియంలో నిర్వహించే సభకు బయలుదేరి వెళ్లారు. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లను సమన్వయం చేశారు.

వసతి గృహాల్లోని సమస్యలను పరిష్కరించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్రంలో నెలకొన్న వసతి గృహాల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యం రాధాకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంక్షేమ హాస్టల్స్ లోని సమస్యలపై అధ్యయన యాత్ర లో భాగంగా జిల్లా లోని అన్ని అన్ని హాస్టల్స్ సర్వే నిర్వహించారు. అందులో భాగంగానే గురువారం జిల్లా కేంద్రంలోని స్టూడెంట్ మేనేజ్మెంట్ వసతి గృహాలైన బాలికల హాస్టల్స్ ను సర్వే చేశారు. ఆ హాస్టల్స్ అద్దె భవనంలో ఉండటంతో బాతు రూములు, మరుగుదొడ్లు సరిపడ లేకపోవడం వలన విద్యార్థినిలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సొంత భవనాలు నిర్మించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, పెంచాలని ప్యాకెట్ మనీ యివ్వడం లేదన్నారు. దానిని రూ.1500 పెంచి వెంటనే చెల్లించాలన్నారు. లైబ్రరీ లు ఏర్పాటు చేయాలని, వర్కర్స్ కు వెంటనే జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర కేంద్రాల్లో ధర్నా చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శరత్, బీసన్న, హాస్టల్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 5 వ వార్డు ఇంద్ర కాలనీకి చెందిన ద్యారపోగు వేణు తండ్రి ద్యారపోగు వెంకటస్వామికి 56000/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ గారు ఈరపోగు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్



అమరచింత: జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పనిచేస్తున్న కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని సింగంపేటలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ జాతీయ కనీస వేతనాల బోర్డు ద్వారా పార్లమెంటులో ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచేటట్లు బిల్లును పంపాలని కోరారు. జాబు కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఏడాదికి 12 వేలు ఇస్తామన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చకపోవడం విడ్డూరం యని ఆందోళన చెందారు. ఆసరా పింఛన్దారులకు పింఛన్లను రెట్టింపు చేసి ఇవ్వాలని, రైతు భరోసా కు వెంటనే నిధులను మంజూరు చేయాలని కోరారు. రేషన్ దుకాణాలలో 14 రకాల నిత్యారావు నిత్యవసర వస్తువులతో పాటు సన్న బియ్యం పంపించేసామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీని వెంటనే పరిష్కరించాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతయే ఆరోగ్య రక్ష



అమరచింత: అమరచింత మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే అందరూ ఆరోగ్యకరంగా ఉంటారని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపాలిటీ లోని 6 వ వార్డులో డ్రైడ్ సందర్భంగా పురపాలక ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఆ వార్డులోని పరిసరాలను మున్సిపల్ సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా నూరుల్ నజీబ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతయే ఆరోగ్యానికి రక్ష అని అవార్డు కాలనీవాసులకు అవగాహన కల్పించారు. తమ తమ ఇండ్ల పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారం మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బండిలో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు

- పెబ్బేరు సర్పంచుల సంఘం ఫోరం



పెబ్బేరు : ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు ఎంతవరకు సమంజసమని పెబ్బేరు సర్పంచ్ల సంఘం ఫోరం ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పెబ్బేరు మండలం గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన పనులు, సొంత డబ్బులతో పూర్తి చేసిన సర్పంచుల పాలన సమయం ముగిసినప్పటికీ పెండింగ్ బిల్లుల సమస్యలపై రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ దగ్గర శాంతియుత నిరసన కొరకు వెళుతున్న వివిధ గ్రామాల సర్పంచులను పెబ్బేరు బైపాస్ దగ్గర పెబ్బేరు పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసం అని తాజా మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చెప్పేదేమో మాది ప్రజా పాలన చేసేదేమో ముందస్తు అరెస్టులు అని పెబ్బేరు మండలం సర్పంచుల సంఘం ఫోరం సభ్యులు వాపోయారు. ముందుగా గ్రామాల అభివృద్ధి కొరకు చేసిన పనులకు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించి ఎలక్షన్స్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన వారిలో వనం గోవిందమ్మ రాములు, రాజవర్ధన్ రెడ్డీ,జూదం వెంకటేష్, గుడిసె మధు ,.గట్టయ్య,లాలునాయక్, తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని శవం లభ్యం

నవతెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామ శివారులో గల కృష్ణానదిలో ఒక గుర్తుతెలియని మగ మనిషి శవం లభ్యమైనట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. అట్టి మగ మనిషి శవం తెలుపు రంగు జిబ్బా, బూడిద రంగు లాగు ధరించబడి ఉన్నది. వయస్సు 50 నుండి 60 సంవత్సరాలుగా ఉండవచ్చును.ఎవరైనా గుర్తుపట్టినచో పెబ్బేరు పోలీస్ స్టేషన్ ఎస్ఐకి సమాచారం ఇవ్వగలరు అని కోరారు. ఈ సెల్ నెంబర్ కు 8712670624 సమాచారం ఇవ్వగలరు.

5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి

ఆగష్టు 5 నుండి 9 వరకు వనపర్తి జిల్లాలో జరిగే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఒ సి లోని సమావేశ మందిరంలో కార్యక్రమ అమలు పై మండల ప్రత్యేక అధికారులు , మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓలు, ఎంపీఒ లతో సమావేశం నిర్వహించి విధి విధానాలు తెలియజేశారు. ప్రతి గ్రామము పరిశుభ్రంగా, పచ్చదనంతో కళకళలాడే విధంగా చేయడానికి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్దేశించింది అన్నారు. ఆగష్టు 5 నుండి,9 వరకు ప్రతిరోజూ పారిశుధ్యం, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తూ రోజుకో కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.ఆగష్టు 5వ తేదీన ప్రారంభ రోజు అధికారులు, ప్రజాప్రతినిధులు, యువతను భాగస్వాములను చేస్తూ ఒక ర్యాలీ నిర్వహించి శ్రమదానం చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ, మండల కేంద్రంలో ఒక గోడ పై స్వచ్ఛదనం పచ్చదనం ప్రతిబింబించే విధంగా చిత్రలేఖనం చేయించాలి. విద్యార్థులుతో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలి. ప్రజలు చెత్తను ట్రాక్టర్ లో కాకుండా వీధుల్లో వేసే ప్రాంతాలను గుర్తించాలి. మొక్కలు నాటాలన్నారు.

ఆగష్టు 6న తాగు నీటి పై కార్యక్రమం

గ్రామంలోని అన్ని తాగు నీటి ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించాలి. నీటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలి. చెరువు కట్టల పొడవునా మొక్కలు నాటించాలి. సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించాలి. 300 గజాలు ఆపైన స్థలంలో నిర్మించిన గృహాలకు ఇంకుడు గుంతలు ఉన్నాయా అని పనిచేస్తున్నాయా లేదా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలి.

ఆగష్టు 7న మురుగు కాల్వల శుభ్రం

గ్రామం, మున్సిపాలిటీల్లో ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల్లో నిలువ నీరు లేకుండా చేయించాలి. ఒకవేళ నీరు తొలగించలేని పక్షంలో ఆయిల్ బాల్ వేయడం, గంబుజియ చేపలు వదలడం వంటివి చేయాలి. ఓపెన్ ప్లాట్ల లో ఉన్న పిచ్చి మొక్కలు, మురికిని శుభ్రం చేయించాలి. ప్లాటు యజమాని శుభ్రం చేయించని పక్షంలో అధికారులు శుభ్రం చేయించి జరిమాన వెయాలి. రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చించడం, మరమ్మతులు చేయించాలి.

ఆగష్టు 8న ఆరోగ్య దినోత్సవం

ఆరోగ్య రీత్యా సీజనల్ వ్యాధుల పై పాఠశాలల్లో, కళాశాలల్లో గ్రామ పంచాయతీలో అవగాహన కల్పించాలి. దోమల వల్ల వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు ఏ విధంగా వ్యాప్తి చెందుతాయి అనేది చర్చించాలి. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఫీవర్ సర్వే నిర్వహించాలి.వీధి కుక్కలను నియంత్రించడానికి పశు వైద్యుల ద్వారా కుక్కలకు సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలి.

ఆగష్టు 9న డ్రై డే, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ

ప్రభుత్వ భవనాల పరిసరాలు శుభ్రం చేయించడం, పాడుబడిన ఇళ్ళు, రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. పచ్చదనంలో భాగంగా అయిదు రోజులు స్థలం దొరికిన ప్రతి చోట మొక్కలు నాటడం, ప్రతి ఇంటికి పళ్ళ మొక్కలు ఇచ్చి వాటిని నాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి.ఊరికి స్వాగత మార్గంలో, ఊరి చివరి భాగంలో రోడ్డుకు ఇరువైపులా పెద్ద చెట్లు నాటించాలి.ఈ కార్యక్రమాల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయతీ,మున్సిపాలిటిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇవ్వాళ రేపు మండల గ్రామ స్థాయిలో సభలు సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలి.ప్రజలను భాగస్వా ములు చేయాలి. ఆదివారం సాయంత్రం అన్ని గ్రామ పంచాయతీల్లో దండోరా వేయించాలి. చెత్త సేకరించి ట్రాక్టర్, ఆటో ల ద్వారా మైక్ ప్రచారం నిర్వహించాలి. ప్రతి అధికారి, సిబ్బంది ఈ కార్యక్రమ అమలు పై ప్రణాళిక ప్రకారం కృషి చేసి స్వచ్ఛ వనపర్తి దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు , ఎంపీఓ లు పాల్గొన్నారు.

దోమల నివారణకు పరిశుభ్రత ప్రాధాన్యం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- జిల్లా కేంద్రంలో పలు వార్డుల సందర్శన



వనపర్తి : మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రతి ఫ్రై డ్రై డే లో భాగంగా శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 5వ వార్డు, 9వ, 18 వ వార్డుల్లో జరుగుచున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి, ఆశా వర్కర్లు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తుండగా జిల్లా కలెక్టర్ సైతం డ్రై డే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు.ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి చిప్పలు, పాత కుండలు, పాత టైర్లు ఇంటి ప్రాంగణంలో లేదా ఇంటి పై కప్పు పై పడేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుంది. స్వచ్ఛమైన నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక దోమలు లార్వా పెట్టి వ్యాప్తి చెందుతాయని, ఒకసారి డెంగ్యూ లాంటి వ్యాధి వస్తె లక్షల్లో ఖర్చు చేసుకోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రాణాలు పోయే ప్రమాదం ఉంటుందని కలెక్టర్ వివరించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుండి తమకు తాము కాపాడుకోవచ్చని అందుకే ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రై డే ను పకడ్బందీగా నిర్వహించేందుకు ఆదేశాలు జారి చేసిందన్నారు. వచ్చే సోమవారం నుండి స్వచ్ఛదనం, పచ్చదనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నరు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జడ్పీసీఈఓ యాదయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

తెల్ల రాళ్ల పల్లిలో పరిశుద్యం లోపించింది

- కంపు వాసనతో ఇబ్బందులు
- డీవైఎఫ్ఐ బృందాన్ని, సమస్యలను వినిపించిన గ్రామ ప్రజలు



నవతెలంగాణ - పానగల్

పాన్గల్ మండలం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో డివైఎఫ్ఐ బృందం సందర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం తెల్ల రాళ్లపల్లి గ్రామంలో ఇంటింటి సందర్శించి గ్రామాలు నెలకొన్న సమస్యలపై ప్రజల నుండి సమస్యలను తెలుసుకున్నారు పర్యటన చేసిన బృందానికి గ్రామ ప్రజలు తమ సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రతి వార్డులో రోడ్లపై మురికి వస్తుందని రోడ్డు పక్కన గుంతులు మురికి నీళ్ల నిండుకుని ఉంది దానిద్వారా దూములు పెరిగిపోయిందన్నారు. ప్రతి వాళ్ల ఇదే సమస్య ఉందని ప్రజలు వివరించారు. మురికి నీరు రోడ్లపై వస్తున్న విషయాన్ని గ్రామ అధికారులకు మండల అధికారులకు స్పెషల్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వివరించినట్లు వారు పేర్కొన్నారు గ్రామా లో పరిశుద్యం లోపించిందని అధికారులు చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు వివరించారు అంతేకాకుండా గ్రామంలో 200 కుటుంబాలకు సర్వే చేయగా ఈ సర్వేలో చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు నిరుద్యోలంతా వ్యవసాయం వివిధ పనులు చూస్తున్నారు గ్రామంలో డిగ్రీ పొందిన యువకులు 35 మంది ఉన్నారు ఇంటర్మీడియట్ చదువుకున్న వారు 45 మంది ఉన్నారు పదో తరగతి చదువుకున్న వారు 75 మంది ఉన్నారు కుటుంబాలకు కార్డు లేదు 45 మందికి పింఛను రాలేవు 350 మంది రైతులు ఉన్నారు 120 రుణమాఫీ కావడం జరిగింది అనేక సమస్యలు ఉన్నాయి కౌలు రైతులు 35 మంది ఉన్నారు బీసీ కార్పొరేషన్ రుణాలు రావడం లేదు బీసీ కార్పొరేషన్ లోన్ కోసం 200 మంది దరఖాస్తులు చేసుకున్నారు ఏ ఒక్కరు కూడా రుణాలు రాలేదు విద్ విద్య వైద్యం మౌలిక వసతులు గ్రామాలు అనేక సమస్యలున్నాయి నిరుపేదలకు ఇండ్లు లేని వారు 75 మంది ఉన్నారు ఈ సమస్యలను సర్వే ద్వారా ఏలూరులో వచ్చింది ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం కోసం దశలవారు పోరాటం నిర్వహించాలని యువజన సంఘం అభిప్రాయబడింది ఈ పోరాటానికి గ్రామ ప్రజలు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శివ కృష్ణయ్య కూర్మయ్య కృష్ణయ్య రైతు సంఘం నాయకులు జములయ్య గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం ఏం బాల్య నాయక్ రైతు సంఘం నాయకులు నాగన్న సాయిలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు భీమయ్య చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

చంద్ర నాయక్ తాండ సమస్యలను పరిష్కరించాలి

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతి.



నవతెలంగాణ -అమరచింత

అమరచింత మండల పరిధిలోని చంద్ర నాయక్ తండాలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరించాలని డీవైఎఫ్ ఐ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు రవి నాయక్, సంతోష్ నాయక్ అన్నారు. శుక్రవారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం సమర్పించారు. గత ఐదేళ్ల క్రిందట నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలో అపరిష్కృతంగా పడి ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ఎస్. రమేష్ డిమాండ్ చేశారు. తండాలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. మురుగు కాలువలు సక్రమంగా నిర్మించకపోవడంతో గుంతలమయంతో అంతర్గత రోడ్లు అస్త వ్యస్తంగా ఉన్నావని తెలిపారు. తండాలో నూతనంగా మురుగు కాలువలను నిర్మించి పరిశుభ్రతను పాటించేటట్లు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ అనుసంధానంగా ఉన్న దిప్లా నాయక్ తాండ నుంచి మద్దూర్, చిన్న చింతకుంట గ్రామాలకు వెళ్లే నక్ష రోడ్డు రహదారిని ఉపాధి హామీ నిధులతో నిర్మించాలని ఆయన కోరారు. చంద్ర నాయక్ తండ పంచాయతీ పరిధిలో ఉన్న మూడు తాండాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరి ంచాలని శ్రీనివాస్ నాయక్ లు అమ్మది తాధికారులకు కోరారు. కార్యక్రమంలో మహేష్, వెంకటేష్, నారాయణ, హరియా తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలి

వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు

నవతెలంగాణ- వనపర్తి

ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్రంలోని సామాజిక వర్గాల రిజర్వేషన్ల ప్రక్రియనువర్గీకరించే, కొనసాగించే అవకాశాలు ఉంటాయని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టొచ్చని ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని, అలాగే వాల్మీకి బోయ లను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ఎస్టీ జాబితాలో వాల్మీకులను పునరుద్ధరించటం అంశంపై శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బోయలను గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్లు కల్పించాలని, వాటిని మార్చడం వల్ల తమ జాతీ ఎంతో నష్టపోతుందన్నారు. ఎస్టీ జాబితాలో బోయలను పునరుద్ధరించడం వల్ల వెనుకబడిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో చాలా రాష్ట్రాల్లో షెడ్యూల్డ్ ట్రైబల్స్‌గా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని కొన్ని జిల్లాల్లో గిరిజన తెగలుగా, మరికొన్ని జిల్లాలో బీసీ-ఏలుగా పరిగణిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 1968 వరకు బోయలు అడవుల్లోంచి వచ్చిన ట్రైబ్‌లుగా, ఎస్టీలుగా గుర్తించిందన్నారు. ఆ తర్వాత రాజకీయ కారణాలతో గిరిజన జాబితా నుంచి తొలగించారన్నారు. కొన్ని ప్రాంతాల్లో వీరిని వాల్మీకి, తలారి, కావలి, కిరాత, నిషాద, గురికార, పెద్దబోయ, చిన్నబోయ, యల్లాపి, నాయకర్ అని పలురకాల పేర్లతో పిలుస్తారన్నారు. భారత రాజ్యాంగ చట్టం 1951 జీ.ఓ.ఎం. ఎస్ 1527/1951 ప్రకారం వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించిందన్నారు. 1968 వరకు బోయలు ఎస్టీలోనే కొనసాగారన్నారు. ఉమ్మడి ఏపీలోని రాయలసీమ ప్రాంతంలో వాల్మీకి ఉన్నారని, మరి తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకి బోయల జనాభా ఆరు లక్షల పైచిలుకు ఉన్నారన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న వాల్మీకి బోయలు ఎటువంటి కులవృత్తి లేని బోయలు ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే షెడ్యూల్ (ఎస్టీ)జాబితాలో చేర్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో గత బి ఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల హయాంలో మాయమాటలతో మోసం చేసిందన్నారు. మరోసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాలి వర్గాన్ని కూడా ఎస్టీ జాబితాలో కలపాలని మరోసారి కేంద్రానికి పంపారు. బీఆర్ఎస్, బీజేపీ ఇరు పార్టీల నిర్ణయాలతో వాల్మీకి బోయలు బలైపోయామని మండ్ల దేవన్న నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న డిమాండ్ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వాల్మీకుల కు ఎమ్మెల్సీ ఇస్తున్నారని, రాష్ట్రంలో రెండు కార్పొరేషన్ చైర్మన్ లను అభ్యున్నతికి వాల్మీకి బోయలకు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక చొరవ తీసుకుంటాడన్నారు. ఎస్టీ జాబితాలో చేరుస్తారని తమకు చాలా నమ్మకం ఉందని చెప్పారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా నాయకులు బుసిరెడ్డి స్వామి, మండ్ల బలరాం, శేఖర్‌నాయుడు, వాల్మీకి నాయకులు పాల్గొన్నారు.

కేఎల్ఐ -డి1 కాల్వ పూడ్చివేత

- పదిసార్లు రైతులు అధికారులకు ఫిర్యాదు
- పట్టించుకోవడంలేదు: రైతులు



నవ తెలంగాణ పానగల్

పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తాండ లో కే ఎల్ ఐ డి1 కాలువ చివరి ఆయకట్టు కాలువను 200 మీటర్లు కొంతమంది వ్యక్తులు పరిహారం తీసుకొని 2011లో అప్పటి ప్రభుత్వం కేఎల్ఐ డి -1 ఏర్పాటు చేశారు. అప్పటినుండి ఇప్పటివరకు కె ఎల్ ఐ డి 1 నీటి విడుదల చేయడంతో రైతులు పంటలు సాగు చేసుకునేవారు. గత నెల 11వ తేదీన తెల్ల రాళ్ల పల్లి గ్రామం చెందిన వ్యక్తులు మా భూమిని పరిహారం తీసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కే ఎల్ఐ-డి1 కాల్వను పూడ్చి వేశారు. తెల్ల రాళ్లపల్లి తండా గ్రామ రైతులంతా జూన్ 11వ తేదీన నీటి పరదల శాఖ జిల్లా అధికారికి లకితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నెల రోజులు గడిచినప్పటికీ అక్రమంగా కాల్వ పూడిసి వేసిన విషయంలో అధికారుల స్పందన లేదని గ్రామ రైతులు ప్రవీణ్ నాయక్, బాబు నాయక్ ,శంకర్ నాయక్ ,భాస్కర్ నాయక్, ధర్మానాయక్ తులసి రామ్ వ్యక్తం చేశారు. అధికారులు పాతకాలవను పూడ్చిన వ్యక్తులపై చర్య తీసుకుంటాయని, గత నెల హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు కూడా ఇలాంటి స్పందన లేదని ఆ రైతులు వివరిస్తున్నారు. ఆగస్టు రెండో తేదీన తిరిగి కాలువను పై కనపరిచిన వ్యక్తుల జెసిబి ద్వారా కాలువను పూడ్చివేస్తున్నారు. ఈ విషయంపై రైతులు కాలువను పూడిసే వద్దని అడ్డుపడ్డారు.సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని గ్రామ రైతులు తెలిపారు.

అమరచింత తహసీల్దార్ గా బి. రమేష్ రెడ్డి.

నవతెలంగాణ-అమరచింత

అమరచింత మండలం నూతన తహసీల్దారుగా బి. రమేష్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. రమేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులను నిర్వర్తించేవారని, బదిలీపై అమరచింత రెవిన్యూ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. గతంలో మండల రెవెన్యూ కార్యాలయంలో విధులను నిర్వర్తించిన షేక్ చాంద్ పాషా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీసులో ఏఓగా వెళ్లారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ అమరచింత మండల పరి ధిలోని రైతుల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు. పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కు కృషి చేస్తానని తెలిపారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ని డిప్యూటీ తహసీల్దార్ రెడ్యా నాయక్, సీనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్ కు సాధారణ ఆహ్వానం పలికారు.

ఫోటోగ్రాఫర్ మధు మృతికి సంతాపం

నవతెలంగాణ -పెబ్బేరు

ఫోటోగ్రాఫర్ చెల్లపాడు మధు మృతికి పెబ్బేరు మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంతాపం తెలిపారు.గురువారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫోటోగ్రాఫర్ మధు చిత్రపటానికి సుభాష్ చౌరస్తా నందు సంతాపం తెలిపి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఫోటో స్టూడియోలను ఒకరోజు మూసివేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెంకటన్న తో పాటు ఫోటోగ్రాఫర్లు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, సీపీఐ(ఎం) మండల అధ్యక్షులు పెద్దకాజా తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలో..
నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని దాదాపు 12 సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడిఈ చంద్ర శేఖర రావు తెలిపారు. పట్టణంలోని 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా సాయంత్రం 3గంటల నుంచి 5గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలోని ఊరుకొండ, మాదారం, జకినాల పల్లి, జగబోయినపల్లి, మార్చాల, కాటన్ మిల్, కల్వకుర్తి-1, వంగూర్, వెల్దండ, సిరిసినగండ్ల, జాజాల సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని, ఆయన తెలిపారు. వినియోగదారులు సంస్థ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సరఫరాను వినియోగదారులకు సక్రమంగా అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- పల్లె దవాఖాన వైద్య సిబ్బంది



నవతెలంగాణ-ఉప్పునుంతల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పల్లె దావఖాన వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో పల్లె దవాఖాన సిబ్బంది గ్రామ ప్రజలకు వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు కాలనీలు పర్యటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని పలువురికీ కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే వాడుకునే నీరు ఎప్పటికప్పుడు నిల్వ ఉంచకుండా పరిశుభ్రత ఉంచాలని సూచించారు. గ్రామంలో మురికి కాల్వల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అక్కడక్కడ ఉన్న మురికి నీటి నిల్వలపై గ్రామ పంచాయతీ కార్యాలయ సెక్రటరీ శ్రద్ధ పెట్టి సిబ్బందితో చల్లించాలన్నారు. అలాగే వాటర్ ట్యాంక్‌లలో కూడా కలపాలని కోరారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే చిన్నపిల్లలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు నవ్య, ఏఎన్ఎం రమభాయ్, జ్యోతి, ఆశా వర్కర్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి భావి భారత భవిష్యత్

- మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నేటి బాలలే రేపటి భావి భారత భవిష్యత్ అని మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జటప్రోల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వచ్ఛమైన నీళ్ల తాగాలని, వాటి వలన ఆరోగ్య ఎంతో మెరుగుపడుతుందని భావించి ఎక్స్ ఎంపీపీ గోవింద్ గౌడ్ సుమారు రూ. 70వేలతో ఆర్.ఓ వాటర్ ప్లాంట్, కూలింగ్ వాటర్ మిషన్‌ను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రమైన నీరు తాగడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని ఎటువంటి వ్యాధులకు లోనవ్వకుండా చురుకుగా విద్యను అభ్యసిస్తారన్నారు. అందువల్లనే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని వారన్నారు. హెచ్ఎం శ్రీనివాసులతో కలిసి గ్రామంలోని ముఖ్య నాయకులు పాల్గొని ఈ వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, ముఖ్య నాయకులు నాగిరెడ్డి, హెచ్ఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం పచ్చదనం విజయవంతం చేయాలి'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

నూతన విధానాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నటువంటి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్, ఫిషరిస్ ఏడి రెహమాన్ ఆధ్వర్యంలో మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో భాగంగా రెహమాన్ మాట్లాడుతూ ప్రస్తుత కాలనుగుణంగా రాష్ట్రంలో గానీ, ప్రతి గ్రామంలో గానీ స్వచ్ఛత ఎంతో ముఖ్యమని, పచ్చదనం వలన రాష్ట్రం ఎంతో స్వచ్ఛంగా ముందుకు నడుస్తుందని దీనికి అనుగుణంగా అందరూ తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. వీటిపట్ల గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు తదితర సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్, ఎమ్మార్వో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్ కుమార్, శ్రవణ్ రెడ్డి, దామోదర్, సాయి కృష్ణ, అశ్విని, ఏపీఓ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మోడల్ కళాశాల, బాలికల హాస్టల్..
సమస్యలు పరిష్కరించాలి..



నవ తెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని మోడల్ కళాశాల, బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ నాయకులు సంతోష్ అన్నారు. శుక్రవారం మోడల్ కళాశాల, బాలికల వసతి గృహాన్ని విద్యార్థి సంఘం నాయకులతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థుల భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థుల ఫిర్యాదు మేరకు వసతి గృహాన్ని సందర్శించామన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్లో మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచడంతోపాటు ఏఎన్ఎంను నియమించాలన్నారు. వాష్ రూమ్స్‌కు డోర్లు ఏర్పాటు చేసి శుభ్రంగా ఉంచాలని కోరారు. విద్యార్థినులకు సరిపడా నీటి వసతి కల్పించాలని సూచించారు. హాస్టల్ చుట్టు పరిసర ప్రాంతాల్లో శుభ్రపరచాలని, హాస్టల్ రూమ్ శుభ్రం చేయడానికి ఒక స్వీపర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు రాహుల్ నాయక్, విద్యార్థి నాయకులు మధు, వినోద్, నాగరాజు, అర్జున్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో నాణ్యమైన భోజనం అందించాలి : ఎస్ఎఫ్ఐ

- హాస్టల్లో మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్



నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్‌లో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్‌లో మధ్యాహ్నం భోజనం సరిగా పెట్టడం లేదని, ఉడకని అన్నం, గుడ్లు, కూరలు చేస్తున్నారన్నారు. అలాగే మోడల్ కాలేజ్ హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం, మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ పెట్టడం లేదని, పెట్టింది మళ్ళీ పెడుతున్నారని మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్, రాత్రివేళ అన్నం నాణ్యత లేని ఆహారం పెడుతున్నారని, అది తిని విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారన్నారు. మోడల్ స్కూల్‌లో మధ్యాహ్నం భోజనం హాస్టల్లో మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్, రాత్రి భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరసింహ, తేజ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించండి

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-కందనూలు

ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగా ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన అందించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 'శుక్రవారం డ్రై డే'లో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని 7వ వార్డు ఉయ్యాల వాడలో జరుగుచున్న డ్రైడేను కలెక్టర్ పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ, ఆశా వర్కర్లు వార్డుల్లో ఇంటింటికీ తిరిగి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తుండగా జిల్లా కలెక్టర్ సైతం డ్రై డే ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉయ్యాలవాడలోని సుగుణమ్మ, లక్ష్మమ్మ పెంటమ్మల ఇండ్లు పరిసరాలను కలెక్టర్ పరిశీలించి ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది ఇంటికి వచ్చి అవగాహన కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలు, కొబ్బరి చిప్పలు, పాత కుండలు, పాత టైర్లు ఇంటి ప్రాంగణంలో లేదా ఇంటి పై కప్పు పై పడేయడం వల్ల వాటిలో వర్షపు నీరు నిలువ ఉంటుంది. స్వచ్ఛమైన నిలువ నీటిలో డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక దోమలు లార్వా పెట్టి వ్యాప్తి చెందుతాయని, ఒకసారి డెంగ్యూ లాంటి వ్యాధి వస్తే లక్షల్లో ఖర్చు చేసుకోవడమే కాకుండా కొన్నిసార్లు ప్రాణాలు పోయే ప్రమాదముంటుందని వారికి వివరించారు. ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు.

కాలువలకు అడ్డం గా రాళ్లను పెట్టడం వల్ల నీరు నిల్వ వుంటుందని, వాటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపిం చకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు. డ్రైనేజీ, కాలువలలో చమురు బాల్స్ వదలడం, నీటి వనరులను శుభ్రపరచడం ద్వారా ప్రజలను ప్రేరేపించడం ద్వారా దోమల పెంపకం, డెంగ్యూ వ్యాప్తిని నియంత్రించగలమన్నారు. తమ ఇంటి పరిసరాల్లో పాత వస్తువులు లేకుండా చూసుకోవడం, నిలువ నీరు ఎక్కడ ఉండకుండా డ్రైడే రోజు పని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే సీజనల్ వ్యాధుల నుండి తమకు తాము కాపాడుకోవచ్చన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి శుక్రవారం డ్రై డేను పకడ్బందీగా నిర్వహించేందుకు ఆదేశాలు జారి చేసిందన్నారు. వచ్చే సోమవారం నుండి స్వచ్ఛదనం-పచ్చదనం అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ కల్పనా, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.



బదిలీ సాధారణ.. అందించిన సేవలు చిరకాలం : కలెక్టర్



బదిలీ సాధారణ.. అందించిన సేవలు చిరకాలం ఉంటాయని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా గత 8ఏళ్లుగా విశేష సేవలు అందించి శేర్లింగంపల్లి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా బదిలీ అయిన సందర్భంగా డా. కె.సుధాకర్ లాల్‌కి బదిలీ మహోత్సవం, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిగా భాద్యత లు తీసుకున్న డా.స్వరాజ్య లక్ష్మికి ఆత్మీయ ఆహ్వానం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8ఏళ్ల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా విశేష సేవలు అందించి వైద్య రంగం లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఉద్యోగి జీవితంలో బదిలీ సాధారణమని, అందించిన సేవలే చిరకాలం గుర్తుంటాయని, మీరు అందించిన సేవలు అభినందనీయ మన్నారు. అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో అంటూ ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేశారనీ, ఆయన అందించిన సేవలను అభినందించి ప్రశం సించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో అందించినట్లె శేర్లింగంపల్లి జిల్లాలో తనదైన శైలిలో పనిచేస్తూ.. ప్రజల మనన్నలు పొందాలని ఆకాంక్షించారు. సన్మాన గ్రహీత జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్ లాల్ మాట్లాడుతూ గత 8ఏళ్లుగా జిల్లాలో విధులు నిరహణకు మీ అందరి సహకారం ఎంతో ఉందని ఆరోగ్య శాఖలో నిర్వహిస్తున్న అన్ని కార్యక్రమాల అమలులో మన జిల్లా ఉత్తమ స్థానంలో నిలపడంతో పాటు, మన జిల్లా ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని కోవిడ్ టైంలో మన జిల్లా ప్రజ లు సహకరించిన తీరు వారికి అందించిన సేవలు జీవితం మొత్తం గుర్తుంటుందన్నారు. కలెక్టరు, అధికారులు, వైద్య సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రమాదేవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసియ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.వెంకట్ దాస్, ప్రోగ్రామ్ అధికారి డా.శ్రీనివాసులు, డీఐఓ డా.రావి నాయక్, ప్రోగ్రామ్ అధికారులు, జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ డా.రవిశంకర్, డా.నరహరి, డీఎస్పీ శ్రీని వాసులు, ఐఎంఏ అధ్యక్షుడు డా.చెన్నయ్య, జిల్లా అధికా రులు తదితరులు పాల్గొన్నారు.



నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్ఠం



నవతెలంగాణ- బిజినేపల్లి

నూతనంగా జన్మించిన ప్రతి నవజాత శిశువుకు పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడమే శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్వైజర్ యం.రేణుకాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని వడ్డేమాన్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడ్డేమాన్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. ప్రతి గర్భిణీ గర్భస్థ సమ యంలో పౌష్టిక పోషక ఆహారాలు తప్పనిసరిగా తీసుకోవాలని, తద్వారా ప్రసవం అనంతరం జన్మిం చిన శిశువుకు తల్లిపాలు ఇవ్వడం సాధ్యమైతుంద న్నారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని, కల్తీ లేనివని తల్లి శిశువుకు పాలు ఎల్లవేళలా అందించవ చ్చన్నారు. గర్భిణీలు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేసుకొని సంక్షేమ ఫలితాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వడ్డేమాన్ ఆరోగ్య కార్యకర్త వెంకటమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు రామేశ్వరమ్మ, సుచరిత, శివలీల, మహే శ్వరి, ఆశా కార్యకర్తలు భారతి, శ్రీదేవి, సుమతీ, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

బల్మూరు : ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం ఒకటో సెంటర్‌లో నిర్వహించా రు. ఈ సందర్భంగా బల్మూరు ప్రాజెక్టు సూపర్వైజర్ నిర్మల, పోషణ అభియాన్ కో-ఆర్డినేటర్ పార్వతమ్మ తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు, గర్భిణీలు, బాలింతలకు వివరించారు. గతంలో పుట్టిన బిడ్డలకు పాలి చ్చే సంస్కృతి ఉండేదని రాను రాను తల్లిపాలను బిడ్డలకు దూరం చేస్తూ డబ్బాలకు చేరువ చేస్తున్నార ని, ఇది ఎంతవరకు మంచిది కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు గుర్తించినట్లు తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతను అందరూ గమనించి బిడ్డలకు తల్లిపాలనే ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జయప్రద, కేంద్రం లబ్ధిదారులు మహిళలు, గర్భిణీలు, బాలింతలు ఉన్నారు.



సర్పంచుల నిరసన దీక్ష భగ్నం చేయడం తగదు



నవతెలంగాణ-తాడూరు

సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులకొరకు రాష్ట్ర సచివాలయం ముందు ఆగస్టు 2న నిరసన దీక్షకు బయలు దేరిన సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం దారుణమని మండల సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోల్మూర్, అంతారం, అల్లపూర్, లచ్చిరామ్ తండా సర్పంచులు మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయమై సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఎన్ని వినతులు చేసినా ప్రభుత్వం నుండి చలనం లేదని సర్పంచులు నాగయ్య, నిరంజన్, కృష్ణ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2019-24 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి గ్రామ పంచాయతీ పరిధులలో అప్పటి ప్రభుత్వ సూచనలు, ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మన ఊరు-మన బడి, పల్లెప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి చేస్తే అరస్ట్ చేస్తారా అని మండిపడ్డారు.

రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన నడుతుస్తుందని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. పేదవాడి నడ్డివిడిచే బడ్జెట్ అసెంబ్లీ సాక్షిగా మహిళలను అవమానపరుస్తున్నారు. రైతు బంధు బందుపెట్టి రైతు రుణమాఫీ చేశారు. రేషన్ కార్డు ప్రామాణికం కాదు అంటారు. రేషన్ కార్డు ఉన్నవారికి మాత్రమే రుణమాఫీ చేస్తున్నారు. లోన్‌కు ఇంట్రెస్ట్‌కు సంబంధం పెట్టి కొర్రీలు పెడుతున్నారు. రైతులు బ్యాంకుల చుట్టూ తిరిగితిరిగి తలల పట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రి రైతులందరికీ రుణమాఫీ చెయ్యాలి. ఆంక్షల పేరిట రైతుల పొట్ట కొట్టొద్దు. రాష్ట్రంలో 6 గ్యారంటీలకు దిక్కులేదు. వంద రోజుల్లో అమలుచేస్తాం అని బాండ్ పేపర్స్ రాసిచ్చారు. మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకున్నారు. మహిళలకు రూ.2,500 ఎప్పుడు ఇస్తారు. ముసలవ్వలకు రూ.4వేల పింఛన్ ఎప్పుడు ఇస్తారు. నిరుద్యోగ భృతి ఊసే లేదు బడ్జెట్‌లో నిరుద్యోగులపై ఉక్కుపాదం మోపుతున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవు. రోజుకు నాలుకు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు లేవురైతు బరోసా పై ఇప్పటికీ సరైన విడివిధానాలు రూపొందించలేదు. పాలనను పక్కనపెట్టి ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను కొనుకునే పనిలో వున్నారు. ప్రభుత్వంలో తలతిక్క ఆలోచనలు చేసి ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు రోజులు లెక్కపెట్టుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి మీరు ఇచ్చిన హామీలు అమలు చేసే అంత వరకు మీ వెంట పడుతాంఅక్రమ కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోముఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నాం. గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలంగాణ ఉద్యమం నుంచే బిఆర్ఎస్ పోరాటం చేస్తున్నది. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపిన విషయం అందరికి విదితమే.ఎస్సీ వర్గీకరణ చేయాలని 16మే, 2016 నాడు ప్రధాని మోదీని స్వయంగా కలిసి లేఖ ఇచ్చారు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చింది కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని, తద్వారా విద్య, ఉద్యోగ అవకాశాల్లో యువతకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తిమ్మాజీపేట

మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన బీ-టీవీ రిపోర్టర్ మంగళగిరి రాజశేఖర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అతని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి వ్యాధికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోతిరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి తల్లి మరణించిన విషయాన్ని తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, విండో ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి, మాజీ సర్పంచులు సత్యం యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నాయకులు స్వామి, జైపాల్, హుసేని, తారాసింగ్ రెడ్డి, వెంకటేష్, అయూబ్ ఖాన్, మోహనచారి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



నవతెలంగాణ-వెల్దండ

సమాజానికి దిక్సూచిలా సమ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా విధులు నిర్వర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జైపాల్ రెడ్డి పదవి విరమణ మహోత్సవాన్ని మండల కేంద్రంలోని ఆక్రుతి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి దంపతులను పలువురు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, విజేందర్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, శిశుపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు

నూతన పింఛన్‌ల కోసం ఎదురుచూపులు..!



నవ తెలంగాణ - ఊట్కూర్

నూతన పింఛన్ మంజూరు కోసం మండలంలోని దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు అర్హులైన పింఛన్ దారులు పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం చుట్టూ నాయకుల చుట్టూ తిరుగుతున్న ఫలితం లేదని వాపోతున్నారు. దివ్యాంగుల విషయంలో సదరం క్యాంప్ నుంచి సర్టిఫికెట్ తెచ్చుకున్న ప్రభుత్వ నుంచి వెబ్ సైట్ ఓపెన్ కావడంలేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నూతన పింఛన్ మంజూరు చేయాలని అర్హులైన వారు విజ్ఞప్తి చేస్తున్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో దాదాపు 7289 మంది పాత పింఛన్లు పొందుతున్నారు. మరో పక్క గ్రామాలలో వివిధ కారణాలతో భర్తలు చనిపోవడంతో భార్యలు వితంతువుతున్నారు. ఇంటి పెద్దదిక్కు కోల్పోవడంతో కు టుంబ పోషణ భారం భార్యలపై పడుతోంది. దీంతో పిల్లల చదువుల భారంతో పాటు కుటుంబ పోషణ వితంతులకు కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది చిన్న వయసులోనే భర్త కోల్పోయి ఒంటరి జీవి తాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు లేకపోలేదు. సంవత్సరాల తరబడి వితంతువులు పింఛను రాక కోసం ఎదురుచూస్తున్నారు. వితంతువులు , దివ్యాంగులు పలుమార్లు దరఖాస్తు చేసుకున్న ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఒంటరి మహిళలు నూతన పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారు. మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో వితంతువులు , దివాంగులు వివిధ రకాల అర్హులైన పింఛన్దారులు వందలాది మంది దర్శనమిసున్నారు. ఉదాహరణకు మండలంలోని బిజ్వా ర్ గ్రామంలో ఒంటరి మహిళలు 5 మంది వయసు పైబడిన వారు 16 మంది. వీడో పింఛన్లకు అర్హులైన వారు 15 మంది. దివ్యాంగులు 6 మంది దాదాపు 50 మంది అర్హులైన వారికి ఇప్పటివరకు పింఛన్లు మంజూరు కావడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పింఛన్ల రాక కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని పేర్కొంటు న్నారు. పింఛన్ దరఖాస్తు కోసం సైట్ ఓపెన్ కావటం కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూసే పరిస్థితి నెలకొన్నది. మరోపక్క ఇంట్లో వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్న భర్త మరణిస్తే ఆమె భార్యకు పేరుమీద పింఛన్ మంజూరవుతుందని అధికారులు పేర్కొంటున్నారు కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు తీసుకుంటున్నాం.ప్రభుత్వం పింఛన్ లాగిన్ ఓపెన్ చేస్తే వెంటనే నమోదు చేస్తాం అని అధికారులు చెబుతున్నట్లు పేర్కొంటున్నారు.

పాత పింఛన్లే..

గత ప్రభుత్వం కొనసాగించే పింఛన్లే కొనసాగుతున్నాయి నూతన పింఛన్లు నేటి వరకు మంజూరు కావడం లేదని మండల ప్రజలు పేర్కొంటున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన వారిని గుర్తించి నూతన పింఛన్లు మంజూరు చేయాలని పింఛన్ కు అర్హులైయి మంజూరు కానీ వారు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు నూతన పింఛన్లు రాక కోసం 1000 కళ్ళతో ఎదురుచూస్తున్నామని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు

నూతన పింఛన్లు మంజూరు చేయాలి



అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పింఛన్లు మంజూరు చేయాలి. నూతన ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలవుతున్న ఇప్పటికవరకు పాత పింఛన్ విధానమే కొనసాగుతుంది. ఇది ఎంతవరకు సబాబు (సరేంది). అర్హులైన వారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం గుర్తించి నూతన పింఛన్ ఒక్కొక్కరికీ వేలు రూ.4000లు, వికలాంగులకు రూ.6000 ఇవ్వాలి.

- ఎ సలీం, మాజీ వైస్ ఎంపీపీ, బిజ్వార్





ప్రజలను అప్రమత్తం చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - క్రిష్ణా

ప్రజలను అప్రమత్తం చేయాలనీ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కర్ణాటక, మహారాష్ట్రలో ఎడతెరపీ లేకుండా కురిసిన వర్షానికి అల్మట్టి, నారాయణపూర్, కోయిన్ ప్రాజెక్టులకు పెరిగిన వరద నీటిని దిగువ ఉన్నా కృష్ణ, బీమా నదులకు విడుదల చేశారు. దీంతో కృష్ణ, భీమా నదులు పరివాహక గ్రామాల కృష్ణ నది పుష్కర ఘాట్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ అధికా రులు ప్రజలను అప్రమత్తం చేయాలనీ ఆదేశించారు. మండలం పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9 వరకు జరిగే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల తో కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కృష్ణా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ కార్యక్రమాన్ని కలెక్టర్ బ్యాంకుకు వెళ్లి పరిశీలించారు. ప్రస్తుతం ప్రభుత్వం రెండవ దఫా లక్షన్నర రుణమాఫీ చేసినందున రైతులు బ్యాంకులకు వస్తుం టారని వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా రుణాలు రెన్యువల్ చేయాలని ఆదేశించారు. అనం తరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 5 నుంచి 9 వరకు జరిగే స్వచ్ఛతనం పచ్చదనం, కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీల వారీగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ దయా కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు ఏ ఓ సుదర్శన్ గౌడ్, ఎంపీడీవో జానయ్య, ఎంపీఓ విజయలక్ష్మి, రెవెన్యూ అధికారులు మదన్ మోహన్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, ఏ ఎస్ లు సురేంద్ర, కథలప్ప, తదితరులు ఉన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవ తెలంగాణ - ఊట్కూర్

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఉపకేంద్రము ఉట్కూరు ఏ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులు బాలింతలు ఉద్దేశించి డాక్టర్ భవాని మాట్లాడుతూ తలిపాలు శ్రేష్టమైనవని, స్వచ్ఛమైనవి, ఉచితంగా దొరుకునని ఎటువంటి కలుషితం లేనివని సూచించారు ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే పాలు పిల్లలకు పట్టించరాదన్నారు ఆరు నెలల తర్వాత మాత్రమే తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వడానికి ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ పర్యవేక్షకులు నరసింహులు ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ ఆశా కార్యకర్త పుష్ప అంగన్వాడి కార్యకర్తలు వెంకటేశ్వరమ్మ రిజ్వానా తదితరులు పాల్గొన్నారు

కొల్లూర్, పాతపల్లి గ్రామాలలో..

మండలంలోని కొల్లూర్ పాతపల్లి గ్రామాలలో అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో పల్లిపాల వారోత్సవాలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై.. గర్భిణులకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ ప్రత్యేక అధికారి(అంగన్వాడీ సూపర్వైజర్) గీత ఏఎన్ఎం మహేశ్వరి అంగన్వాడీ టీచర్స్ పాత పల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ ఇంద్ర, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ, ఆశా కార్యకర్తలు తల్లులు గర్భిణులు బాలింతలూాల్గొన్నారు.

5న స్పాట్ కౌన్సెలింగ్



నవతెలంగాణ - ధన్వాడ

కొండాపూర్ గురుకుల ధన్వాడ మండల్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపులో మిగిలిపోయిన సీట్లకు ఈ నెల 5న సోమవారం స్పాట్ అడ్మిషన్ ఉంటుందని ధన్వాడ మండలం కొండాపూర్ గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ ఎం.రాజారాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు మాత్రమే తమ ధ్రువపత్రాలతో ఆ రోజు ఉదయం 10 గంటలకు కళాశాలలో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు.

హామీలను అమలు చేయాలి

- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు



నవ తెలంగాణ - ఉట్కూర్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు ఎల్కాటి చెన్నప్ప అన్నారు . శుక్రవారం మండలంలోని అవుసలోనిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవాలని పింఛన్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా తక్షణమే మంజూరు చేయాలని , ఆగస్టు ఎనిమిది నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలు అలాగే ఆగస్టు 21వ తారీకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరావాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు చేస్తున్న ఎల్కోటి చెన్నప్ప, కృష్ణ ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు

వాహనాల తనిఖీ..



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పట్టణంలో సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్, సరైన వాహన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను తమ దగ్గర ఉంచుకోవాలని, నంబర్ ప్లేట్ స్పష్టంగా కనిపించే విధంగా అమర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు అశోక్, నరేష్, మనోహర్ రెడ్డి ఇతర సిబ్బంది ఉన్నారు.

సమన్వయ సమావేశానికి తరలిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ - నర్వ

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఎల్బీ స్టేడియం హైదరాబాదులో శుక్రవారం నిర్వహించిన సమన్వయ సమావేశానికి నర్వ మండల ఉపాధ్యాయులు ప్రత్యేక వాహనంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గెజిటెడ్ హెడ్మాస్టర్లుగా, స్కూల్ అసిస్టెంట్లుగా, పీఎస్ హెచ్.ఎం లుగా, పండిట్, పీఈటీలు, స్కూల్ అసి స్టెంట్‌లుగా ఇటీవల పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు ఎల్బీ స్టేడియం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమన్వయ సమావేశానికి నర్వ మండలం నుంచి ఉపాధ్యా యులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. దాదాపు దశాబ్ద కాలం పాటుగా నోచుకోని పదోన్నతుల కలను సుసంపన్నం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రికి కృతజ్ఞత తెలిపేందుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వివిధ కారణాలతో పెండింగులో ఉన్న ట్రాన్స్ఫర్స్,ప్రమోషన్స్ లను ఎన్ని ఆటంకాలు ఎదురైనా పట్టుదలతో పూర్తి చేయించిన మన జిల్లా ముద్దుబిడ్డ,ప్రియతమ ముఖ్యమంత్రికి ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. కోర్టుల్లో పెండింగ్ ఉన్న కేసులను వాదించుటకు ప్రభుత్వం తరపున నిష్ణాతులైన లాయర్లను ఏర్పాటు చేస స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రమోషన్ లను పూర్తి చేయించటం హర్షణీయమని పీఆర్టీయు రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు సదన్ రావు, నర్వ మండల అసోసియేట్ ప్రెసిడెంట్ యం మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో ధన్వాడ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి,మరికల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నరేష్, గోవిందు, శివ శంకర్, భీంరెడ్డి, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



జానపద కళాకారుల గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ఆదిరాల గ్రామంలో శుక్రవారం జానపద కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు గ్రామ జానపద కళాకారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జానపద కళా కారుల జిల్లా సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలను వెలికి తీయడానికి జానపద కళలకు జీవం పోవడానికి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం ఆయన అధ్యక్షతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఆయన తెలిపారు. జానపద కళాకారుల గ్రామ అధ్యక్షునిగా బి.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం.వెంకటయ్య, ఉపా ధ్యక్షుడిగా సత్యం, రాముడు, కోశాధికారిగా బండి చిన్నయ్య, సంయుక్త కార్యద ర్శిగా బండి రాముడు, ఎం.చిన్న వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా బండి కురు మయ్య, ఎం.దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.రాముడు, కార్యవర్గ సభ్యులుగా ఎం.వెంకటయ్య, బాలుడు, ఎం.నిర్మల, బండారు కవిత, చిట్టెమ్మ, చిన్నమ్మ, సమ్మక్క, చెన్నమ్మ నరసమ్మ, కె.లక్ష్మి లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా జానపద కళాకారుల సంయుక్త కార్యదర్శి తుపాకుల వెంకటేష్ తెలిపారు.

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ సంబురాలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

స్వాగతిస్తూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందుకు మాజీ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాంప్రసాద్, ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటయ్య ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి 30 సంవత్సరాలుగా సుదీర్ఘంగా ఎస్సీల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని, ఈ ఎస్సీ వర్గీకరణ వల్ల 59 ఉప కులాలకు విద్యా, వైద్య, ఉద్యోగ తదితర అంశాలలో న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక మంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపూరి విష్ణు, మాజీ ఎంపీటీసీలు యేసయ్య, రవికుమార్ , ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సల్వాది వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కల్మూరి కృష్ణ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు వంగూరి రాం ప్రసాద్, మండల నాయకులు గండు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుమ్మ కొండ రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పడాల నాగబాబు, శివశంకర్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు రామ కృష్ణ, రమేష్ బాబు, కే రాములు, కాటపాగ నరసింహ, బొల్లె విష్ణు, కర్తాల అర్జున్, బి దేవేందర్, శివ, రామకృష్ణ ,వెంకటయ్య, స్వామి, గడ్డం యా దగిరి, గడ్డం మల్లికార్జున్ ,తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ, మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం రాయిచెడు గ్రామంలో యువత ఎస్సీ వర్గీకరణ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా మగ్గుతున్నటువంటి ఎస్సీ వర్గీకరణ అంశం నిన్న సుప్రీం కోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తూ తీర్పు వెలువరించిన సందర్భంగా, అలాగే 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ కు వర్గీకరణకి సహకరించిన నరేంద్ర మోడీ కి పలు గ్రామాలలో పాలాభిషేకం చేశారు. గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ఆషాడ మాసపూజలు



నవతెలంగాణ - పెబ్బేరు

ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పెబ్బేరు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అమ్మవారిని శాకాంబరీ దేవిగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు రాధిక, కవిత, విజయలక్ష్మి, నిర్మల, లక్ష్మి రమాదేవి, గీత, శ్రీదేవి, సుమలత, ప్రశాంతి, దీపిక, రవళి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసును .. ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు మండలం సూగురు గ్రామంలో ఈ నెల 31న దొంగతనం జరిగింది. తెలుగు పరమేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో చోరీకి పాల్పడ్డారు. పక్కింటికి చెందిన చుక్క శ్రీకాంత్ అనే వ్యక్తి అదును చూసి ఇంట్లో ఉన్న రెండు న్నర తులాల బంగారు గొలుసు, రెండు మ్యాటీలు, ఒకటిన్నర తులం రింగులు, మూడు తులాల వెండి మొలతాడు, చోరీ చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చుట్టుప్రక్కల విచారించి పక్కింటి వారిని అనుమానించడంతో వాస్తవాలు తేటతెల్లమైంది. దీంతో శ్రీకాంత్‌ను పోలీసులు దర్యాప్తు చేయగా తన ఇంట్లోనే దొంగిలించిన బంగారు ఆభరణాలు అన్ని బయటపడ్డాయి. శుక్రవారం కోర్టుకు హాజరుపరిచినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. దొంగతనం కేసును ఛేదించినందుకు ఎస్పీ పెబ్బేరు ఎస్సై తోపాటు కానిస్టేబుల్స్ కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు.

ఐటీఐ కళాశాలలో ...మూడవ విడత దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ - వనపర్తి

ఐటీఐ కళాశాలలో మిగిలిపోయిన సీట్లకు భర్తీ కోసం మూడో విడత విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వనపర్తి జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ కే రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు అందరూ ఓఠ్.వశ్రీఖఅస్త్రుఅఖ.్ౖరశీజ.ఱఅ వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల రెండవ తేదీ నుంచి 12వ తేదీ వరకు

అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం 7995335372 నెంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | ఆగస్టు 03, 2024 | www.navatelangana.com

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల మండలంలోని అనంతపూర్ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి 10వ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు తమ పుస్తకాలలో ఉన్న పాఠాలను సరిగా చదవకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజు ఏకరూప దుస్తులను ధరించే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి వారి కొలతల ప్రకారం రెండు జతల యూనిఫామ్ దుస్తులను వెంటనే అందిం చాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు రిజిష్టర్‌ను పరిశీలించి విద్యార్థుల హాజరు తక్కువగా ఉండడం పట్ల కారణాలను ప్రధాన ఉపాధ్యాయుడిని అడిగి తెలుసు కున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులు పొలం పనులకు పంపకుండా వారి తల్లిదండ్రులకు సూచించాలన్నారు . ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి పారిశుధ్య పనులు చేపట్టాలి/ ప్రస్తుత వానకాలం సీజన్ లో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్లపై నీరు నిలవకుండా చూడాలని, మురికి కాలువలు, గుంతలలో దోమలు ప్రబలకుండా ప్రతిరోజు బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా క్లోరోనేషన్ చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామంలో ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించి మామూలు జ్వరాలకు అక్కడ కక్కడే మందులు అందజేయాలని ఆశా, అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ రమణ, గ్రామ కార్యదర్శి రాధా, అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

చిన్నారులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు అని ఎస్పీ టీ. శ్రీనివాసరావు హెచ్చరించారు. సమాజంలోని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలి ంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెట్టి చాకిరి చేస్తున్న చిన్నారులను గుర్తించి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకో వడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ 10 విజయవంతమైందని అన్నారు. చిన్నారులకు విముక్తి కల్పించడం కోసం పోలీస్‌శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్‌మెంటు అధికారులతో జిల్లాలో టీమ్‌లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలలో జిల్లా వ్యాప్తంగా 18 (బాలలు -11, బాలికలు-7) మంది చిన్నారులను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం జరిగిందన్నారు. అందులో 11 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిం చినట్లు తెలిపారు.ముగ్గురు ఓనర్‌లకు లేబర్ డిపార్ట్‌మెంట్ వారు జరిమా నా విధించినట్లు తెలిపారు. విముక్తి పొందిన చిన్నారులు తిరిగి చదువుకునేల చైల్డ్ డిపార్ట్మెంట్ వారు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. తరుచు బాలల చేత పనులు చేయి స్తున్న వారిని గుర్తించివారిపై కేసులు నమోదు చేయడం జరుగు తుంద న్నారు. వీధి బాలలను, బాల కార్మికులను చూస్తే డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్‌లకు సమాచారం అందించాలని కోరారు.

' పంటలకు నష్టపరిహారం చెల్లించండి '



నవతెలంగాణ - ధరూర్

నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం భీంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచు రామాంజనేయులు, ఆయన అన్నదమ్ములు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. తమ పొలం సర్వేనెంబర్ 259/క గల పొలం 16 ఎకరాల పొలం రేకులపల్లి గ్రామ శివారులో ఉందని, కృష్ణానది పరివాహక నది పక్కనే ఉన్న పట్టాదారు రైతులు రామాంజనేయులు, శ్రీనివాసులు, భీమన్న, గోవిందమ్మలకు సంబంధించిన పట్టా పొలంలో కృష్ణానది నీరు ఎక్కువైన సమయంలో పంట పొలాలకు చేరు తోందని, దీంతో పొలంలో ఏ పంట వేసినా , నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై జెన్కో అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు స్పందించడం లేదని, కలెక్టర్, ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన ఫలితం లేకపోయిందని రైతులు రామాంజనేయులు, శ్రీనివాసులు, భీమన్న గోవిందమ్మలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కృష్ణానది పక్కన ఉన్న పొలాలకు జెన్కో అధికారులు అప్పటి కాంట్రాక్టర్ రేకులపల్లి హనుమంతు రెడ్డి ఆయనకు అనుకూలంగా వారి పొలాలకు మాత్రమే హద్దురాళ్లను పాతించి, తమ పొలాలకు హద్దురాళ్లు పాతింకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా నష్టపరిహారం జాబితాలో తమ పేర్లను నమోదు చేసి, పంట నష్టపరిహారం అందే విధంగా కలెక్టర్, ఆర్డీఓలు చొరవ తీసుకోవాలని కోరారు. అలాగే తమ పంట పొలాలకు జెన్కో డిపార్ట్మెంట్ తరపున సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం



నవ తెలంగాణ - గట్టు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వ డంతో ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు ఏసన్న ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మాచర్ల గ్రామంలో శుక్రవారం మంద ‍కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. మహిళలు, సంఘ పెద్దలు డప్పులతో ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంచు కున్నారు. బైక్ ర్యాలీ నిర్వహించి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అలుపెరుగని పోరాటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసన్న మాదిగ ,జిల్లా వాల్మీకి మాజీ అధ్యక్షులు బలిగేరా నారా యణరెడ్డి, నరసింహుల సీనియర్ నాయకులు మాచర్ల ప్రకాష్ , ఆల్ ఇండియా అంబే ద్కర్ , యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ముల ప్రవీణ్ , తీన్మార్ మల్లన్న టీమ్ జిల్లా అధ్యక్షుల ఆనంద్, గట్టు మండల సెల్ అధ్యక్షులు బండారి సునంద్ , యువ నాయకులు, హనుమంత్ నర్సిహులు గంగమాన్ దొడ్డి సర్పంచ్ తనయుడు సంతోష్ , గొర్లఖాన్ దొడ్డి కారేప్ప , గద్వాల వీరేష్ , రాము , గుర్రం బాయ్, కువేష్ , యువకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన ఉపాధ్యాయులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇటీవల పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమానికి జిల్లా నుంచి విద్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు బయలుదేరే బస్సులను కలెక్టర్ బీ.ఎం సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు. శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతులు పొందిన ఉపాధ్యా యులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖాముఖీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయం జోగులాంబ గద్వాల జిల్లా విద్య శాఖ పరిధిలో మొ త్తం 360 మంది ఉపాధ్యాయులు జిల్లా ఐ డీఓసీ కార్యాలయం నుంచి తొమ్మిది ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కి వెళ్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు , జిల్లా విద్య శాఖ అధికారి ఇందిరా, ఈ.డీ ఎస్. సీ రమేష్ బాబు, జిల్లా క్రీడా అధికారి బీ.ఎస్ ఆనంద్, ఎం.ఈ.ఓ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం' నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమం నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ బీ.ఎం సంతోష్ హెచ్చరించారు. శుక్రవారం ఐ.డీ.ఓ.సీ సమా వేశపు హాల్‌లో స్వచ్ఛదనం - పచ్చదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 09వ తేదీ వరకు కొనసాగనున్న 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమం అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలోని వార్డులలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించారు. ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీ.ఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తక్షణమే కమిటీలను ఏర్పాటు చేసుకుని, మం డల ప్రత్యేక అధి కారుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందిం చుకోవాలని అన్నారు. అన్ని మండలాల ఎం.పీ.డీ.ఓ లు , ఎం.పీ.ఓ లు తమ పరిధిలోని గ్రామాలను సందర్శించి, కార్యాచరణను పర్యవేక్షించి , నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలేందుకు ఎక్కువగా ఆస్కారం ఉన్న ందున పారిశుధ్యం పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పర్య వేక్షణ జరపాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సోక కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా అందరినీ భాగస్వాములు చేస్తూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ప్రారంభం రోజు ఎక్కడికక్కడ ర్యాలీలు నిర్వహిం చాల న్నారు. పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు తదితర చోట్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కోవాలని, వాటి ఆవరణలలో , ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వనమహోత్సవం లక్ష్య సాధనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. మంచి నీటి ట్యాంకులను శుభ్రం చే యించి, క్లోరినేషన్ జరిపించాలని, నివాస ప్రాంతాల నడుమ మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా చూడాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహణలో ఎంపీ డీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు కీలక పాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశి ంచారు. స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్య కర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వారం దరు స్వచ్ఛదనం - పచ్చదనంలో పాలుపంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థా యిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, ఆర్.డీ.ఓ రామ్ చందర్, జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు , మండల స్థాయి అధికారులు, స్పెషల్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : సీఐటీయూ

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రవాణా రంగ కార్మికులకు చట్టపరమైన రక్షణ కల్పించ డంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన రవాణా రంగా కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో 85శాతం ప్రయాణికులను 65శాతం వస్తువులను రోడ్డు రవాణా ద్వారా రవాణా రంగా కార్మికులు చేరవేస్తున్నారని, కానీ వీరికి చట్ట పరమైన రక్షణ , ఉద్యోగ భద్రత లేదన్నారు. దేశ జీడీపీలో రవాణ రంగం ద్వారా 4.5శాతం సమకూరుస్తున్న రవాణా రంగా కార్మికులకు కేంద్రప్రభుత్వం గత దశాబ్ద కాలంగా ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టకపోవడం దారుణమని అన్నారు.కార్మికులకు ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టకపోగా రవాణా రంగ కార్మికులకు తీవ్ర నష్టాన్ని తెచ్చే హిట్ అండ్ చట్టాన్ని తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంవీ యాక్ట్ 2019 సవరణ చట్టాన్ని అమలు చేయబోమని బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఆ చట్టాన్ని ఉపసంహ రించుకు నేంతవరకు కేం ద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రవాణా రంగ కార్మి కుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్‌ను ప్రభుత్వమే భరిం చాలని, ప్రమాద బీమా రూ.5 లక్షలు చెల్లించాలని, ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్యాన్ని అందిం చాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు ప్రయాణంతో నష్ట పోయిన రవాణా రంగ కార్మికులకు బీడీ నేత చేనేత కార్మి కులకు ఇస్తున్నట్టుగానే నెలకు రూ.4500లు చెల్లించాలని డిమా ండ్ చేశారు. ఈ సమావేశంలో రవాణా రంగ కార్మి కులు శేక్షావలి, చిన్న నరసింహ , అశోక్ , దేవరాజ్ , ప్రభు దాస్, నాగేష్, అశోక్, బిచుపల్లిపరశురాముడు , మధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



జూరాలకు స్వల్పంగా పెరిగిన వరద

నవతెలంగాణ - ధరూరు

జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో జెన్కోకు జలగండం గా మారింది. అత్యధికంగా వర్షపాతం నమోదు కాగా జెన్కో జల విద్యుత్ కేంద్రానికి క్రస్ట్ గేట్ల ద్వారా వరదనీరు ఎక్కువగా వదలడంతో వరదనీరు జెన్కోకు ఎదురు వెళ్లడంతో జెన్కో నుంచి జలవిధిపతి అడ్డంగా మారింది. దీంతో జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి వదల లేకపోతున్నారు ఈ సందర్భంగా విద్యుత్ తక్కువ నమోదు అవుతునట్లు అధికారులు తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద శుక్రవారం అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు.. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులు ఎగువ ప్రాంతం నుంచి ఆల్మట్టి నారాపూర్ డాం నుంచి 3 లక్షల 05వేల క్యూసెక్కుల నీరు జూరాలకు వచ్చి చేరుతోంది. జూరాలలో 45గేట్లు ద్వారా 3 లక్షల 03వేల 927క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం 317.830 నీటిమట్టం ఉండగా జూరాల జన్కో జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్లో 17 వేల 706 జల విద్యుత్ కేంద్రం ద్వారా దిగకు వదులుతున్నారు. నెట్టెంపాడుకు 750 , కోయిల సాగర్ 315 , లెఫ్ట్ కెనాల్‌కు 820 రైట్ కెనాల్ కు 658 ఫైనల్ కాలువకు 700 క్యూసెక్కుల నీటిని భీమా లిఫ్ట్ టు750 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టు నుంచి దిగువకు 3 లక్షల 24వేల 921క్యూసెక్కుల నీటిని శ్రీశైలంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

ఇండ్లు పంపిణీ చేసేవరకు పోరాటం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసేంతవరకు సీపీ(ఐ)ఎం అండగా ఉండి పోరాడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం రెండు పడక గదుల ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గంజిపేట, చింతలపేట, మద్రాస్ పేట వార్డులలో పర్యటించి సర్వే నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రెండు పడక గదుల ఇళ్లను పంపిణీ చేసేంత వరకు పేద ప్రజలకు అండగా సీపీ(ఐ)ఎం పోరాడుతుండని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో కాలయాపన సరికాదని , దీంతో విలువైన ప్రజాధనం , సమయం వృథా అవుతుందని అన్నారు. జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తులను పరిశీలించి పూర్తి స్థాయిలో విచారణ పూర్తయిన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ రెండు పడక గదుల ఇళ్లను అందజేసేందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. కొంతమంది లబ్ధిదారులు అద్దెలు చెల్లించలేక శిథిలావస్థలో ఉన్న గృహాలలో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధలను అర్థం చేసుకొని వెంటనే లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పార్టీగా లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసేంతవరకు అండగా ఉండి పోరాడు తామన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రా ంగం, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవిందు, భద్రి , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'నేతన్న బీమా'ను సద్వినియోగం చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

చేనేత/ ఉన్ని/ సిల్క్ సహకార సంఘాల అధ్యక్షులకు, మాస్టర్ వీవర్లకు , చేనేత కార్మికుల కోసం చేపట్టిన నేతన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ అధికారి పీ. గోవిందయ్య శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని అన్ని చేనేత/ ఉన్ని/ సిల్క్ సహకార సంఘాల అధ్యక్షులకు, మాస్టర్ వీవర్లకు , చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం నేతన్న బీమా పథకం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఈ పథకంలో 2024 -2025 సంవత్సరానికి ఆధార్ ప్రకారం 18 సం"లు నిండి, చేనేత వృత్తిలో ఉన్న కొత్త సభ్యులు చేనేత/మరమగ్గాల కార్మికులు ,అనుబంధ కార్మికులు అర్హులని అన్నారు. ఈ పథకం ఈ నెల 14 నుంచి ప్రారంభ మవుతుందని, కొత్త జియో ట్యాగ్ నెంబర్ చేనేత కార్మికులతో మ్యాప్ చేయబడిన చేనేత పవర్లూమ్ రంగాల కింద కేటాయించబడిన మగ్గాలు కవర్ చేయబడతాయని, 18 సంవత్సరాలు నిండిన కొత్త సభ్యులు, నేతన్నకు చేయూత క్రింద నమోదు కాని వారు కూడా ఇందులో చేరుటకు అర్హులని పేర్కొన్నారు. సంబంధిత ఫారంలో తమ వివరాలు అన్నీ పొందుపరిచి చేనేత, జోలి శాఖ జోగులాంబ గద్వాల కార్యాలయంలో ఈ నెల 9వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. గత సంవత్సరం నేతన్న బీమా కింద నమోదైన చేనేత/ మరమగ్గాల కార్మికులు , అనుబంధ కార్మికులను యధావిధిగా 2024-25 సంవత్సరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

- దండోరా సీనియర్ నాయకులు అంజనేయులు

అయిజ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం అని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్సీలో ఏబీసీడీ ల వర్గీకరణ న్యాయ మైనదని నిన్న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా పట్టణ కేంద్రంలో ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షుడు నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ మాదిగల 30 సంవత్సర సుదీర్ఘ పోరాటం వర్ణించ లేనిది ఈ పోరాటంలో ఎంతో మంది మాదిగ విద్యార్థులు అమరుల య్యారని, ఈ ఫలితం వారికే అంకితం అని అన్నారు. మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్య మంలో ఎన్నో అవమానాలు ఆటుపోట్లు జైలు జీవితాలు గడిపారని, ఆయన పోరాటం వల్ల ఈ రోజు సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని అభినందించారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న, కౌన్సిలర్ గోరంట్ల రాణెమ్మ, పౌర హక్కుల రాష్ట్ర నేత విజయ భాస్కర్ రెడ్డి, బీజేపీ నాయకులు మాదన్న భగత్ రెడ్డి , టీడీపీ రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కురువ పల్లయ్య , బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు మారెప్ప , బుడగ జంగం కృష్ణ , హెూలీయ దాసరి వెంకటేష్ , గాజుల వెంకటేష్, పెద్దయ్య, దండోరా సీనియర్ నాయకులు పులికల ప్రభా కర్ మాదిగ, డాక్టర్ రాజు మదిగ, శాస్త్రి మాదిగ, భీమన్న మాదిగ, కాంగ్రెస్ నాయకులు రాజు నారాయణ , హనుమన్న , ఏక్లాస్‌పురం దేవన్న, బింగిదొడ్డి సత్యన్న, బీఎస్పీ నాయకులు రాజరత్నం , మీడియా ప్రతినిధులు వీరన్న, డీకే శ్యామ్ , వీ. రాజు, సుబ్బు , మునిస్వామి , మై బు , మండలంలోని అన్ని రాజ కీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.





మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం ..

నవతెలంగాణ - ధరూరు

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలతో సత్కరించి రాష్ట్ర నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రప ‍టానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిన్న పాడు ఆజనే యులు మాట్లా డుతూ ఎస్సీ వర్గీకరణపై 30 సంవత్సరాలు పైగా అలుపెరుగని పోరాటం చేసిన, మందకృష్ణ మాదిగకు, మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిన్న పాడు ఆంజనేయులు, డ్యాం వెంకటన్న, దేవదాస్, రామన్న చరణ్, రంగ స్వామి, రాములు, శంకర్, పరుశరామ్, సాయన్న, మన్యం, జగన్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ మండలంలో..

మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో ఎస్సీ వర్గీకరణ కల నెరవేరిన శుభ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం గ్రామంలో బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాన్ని అందించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అలు పెరుగని పోరాటం చేసి, సుప్రీంకోర్టు ద్వారా న్యాయ ఫలితాన్ని అందించిన మందకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధరూరు మండల అధ్యక్షుడు సాయిలు, మండల కార్యదర్శి పరశరాముడు, గ్రామ అధ్యక్షులు శంకర్, చిన్న తాయప్ప, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, రవి తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం ..



వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలం గాణ ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయం తీసుకుంటుందని, మాదిగ, మాల ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.